RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 శనివారం13 జూలై 2024 పేజీలు : 6

Digital Edition

## కవిత బెయిల్ పిటిషన్ విచారణపై వాయిదా

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ కోరుతూ బీఆర్ఎస్
ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్పై విచారణను
రోస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కవిత పాత్రపై సీబీఐ దాఖలు చేసిన చార్జిషీటును
తీసుకునే అంశం, సీబీఐ కేసులో బెయిల్ఇచ్చే పిటిషన్పై విచారణను వేసింది. తదుపరివిచారణను రూస్ అవెన్యూ కోర్టు జూలై 22కి వాయిదా
వేసింది.ఈ మేరకు ట్రయల్ కోర్టు జడ్జి కావేరి భవేజా తెలిపారు. సీబీఐ ఛార్జిషీట్లో తప్పులు ఉన్నాయని కవిత తరపున సీనియర్ న్యాయవాది నితీశ్ రాణా వాదనలు వినిపించారు. ఛార్జిషీట్లో ఎలాంటి తప్పులు లేవని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.



## తల్లికి వందనం అమలుకు రంగం సిద్ధం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న “తల్లికి వందనం” కార్యక్రమం అమలుకు రంగం సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని చంద్రబాబు సర్కారు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. ఎన్నికల ప్రచారం రాష్ట్రంలో ఒకటి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివే విద్యార్థులకు ‘తల్లికి వందనం’, ‘స్టూడెంట్ కిట్’ అందజేస్తామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పథకం అమలు చేసిందని అది ఇంట్లో ఒక్కరికి మాత్రమే చెల్లించేదని, కానీ కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద ?15వేలు ఆర్థిక సాయంతోపాటు స్టూడెంట్ కిట్ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని త్వరలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం రెడీ అయ్యింది.




## బద్రీనాథ్ హైవే మూసివేత..

**చిక్కుకుపోయిన 3000 మంది యాత్రికులు!**

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

బద్రీనాథ్ హైవేని వరుసగా మూడో రోజు మూసి వేయడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు 3,000 మంది యాత్రికులు, ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. జోషిమఠ్ వద్ద కొండచరియలు విరిగి పడడంతో రహదారిని మూసివేశారు. మరో 24 గంటల పాటు రోడ్డును బ్లాక్చేయనున్నట్లు సమాచారం. ప్రయాణికులను ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో సురక్షితంగా తరలిస్తున్నామని, ఆహారం, నీరు అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు.



## కాంగ్రెస్లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

తెలంగాణలో కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ భాగంగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరారు. సీఎం రేవంత్ సమక్షంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే హస్తం పార్టీలో చేరిపోయారు. దీంతో, కాంగ్రెస్లోలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంఖ్య ఎనిమిదికి చేరింది.
, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ హస్తం పార్టీలోకి ఆహ్వానించారు. ఇక, తాజాగా ప్రకాశ్ గౌడ్ చేరికతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి చేరిన వారి సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. మరోవైపు.. రేపు మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్లో చేరుతున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఇంకా పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరుతారని హస్తం నేతలు చెబుతున్నారు.



## మోదీ పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు



### ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు వందల కోట్లు వచ్చి ఆదుకున్నారని, కానీ, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. . మేం మోదీతో మాట్లాడతాం... ప్రైవేటీకరణ కాకుండా ఒప్పిస్తాం అని ఇప్పుడు టీడీపీ వాళు మాట్లాడుతున్నారని. మరి మోదీ ఒప్పుకోకపోతే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారా? అని షర్మిల టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు.ఏ మోదీతో మాట్లాడతారు? మోదీ మనల్ని పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని మోదీ 2014లో తిరుపతిలో మాటివ్వలేదా? ఈ పదేళ్లలో మోదీ ఒక్క వాగ్దానమైనా నిలబెట్టుకోగలిగారా? ప్రత్యేక హెూదా, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోర్టులు, రాజధాని. ఇలా ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? మరి అదే మోదీ మీద మాకు నమ్మకం ఉంది. ఆదుకుంటారు అని టీడీపీ వాళ్లు చెబుతున్నారు... రాత్రి పడిన గుంతలోనే పగటిపూట కూడా పడతారా? అనేది టీడీపీ ఆలోచించుకోవాలి. ప్రజలకు ఏం చెప్పి అధికారంలోకి వచ్చారో టీడీపీ నేతలు ఒకసారి పరిశీలన చేసుకోవాలి” అని షర్మిల అన్నారు.

## సమర్ధంగా హైడ్రా పని పూర్తి చెయ్యాలి

ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



జీహెచ్ఎంసీతో పాటు, హెచ్ఎండిఏ, వాటర్ బోర్డు, విజిలెన్స్, ట్రాఫిక్, విద్యుత్తు, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకొని మరింత సమర్ధంగా హైడ్రా పని చేసేలా ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఇప్పుడున్న ఎన్ ఫోర్స్మెంట్ విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాన్ని అందుకు అనుగుణంగా పునర్ వ్యవస్థీకరించాలని ఆదేశించారు.కొత్త విభాగంలో ఏయే స్థాయి అధికారులుండాలి.. ఎంత మంది సిబ్బంది ఉండాలి.. ఏయే విబాగాలపై వీరిని డిప్యుటేషన్పై తీసుకోవాలి.. అనే అంశాలపై స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.
జీహెచ్ఎంసీతో పాటు హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పని చేయాల్సి ఉంటుందని, పని విభజనకు వీలుగా సిటీలో ఇప్పుడున్న జోన్ల తరహాలో భౌగోళిక పరిధిని నిర్దేశించాలని సీఎం సూచించారు. అవసరమైతే హైడ్రాకు ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోగా ముసాయిదా తయారు చేయాలని చెప్పారు.

# మాజీ సీఎం జగన్ ని కలిసిన బొడ్డు ప్రవీణ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట జగన్ వీరాభిమాని వైఎస్ఆర్ సిపి నేత,తాడిపల్లిలోని జగన్ను కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ, గతంలో తెలంగాణ నుండి తాడేపల్లి వరకు, జగన్ రెండవసారి సీఎం కావాలని సైకిల్ యాత్ర మరియు పాదయాత్ర చేశానని, జగన్ మీద ఉన్న అభిమానంతో తెలంగాణలోని జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు, మరెన్నో సేవా కార్యక్రమాలు చేశానని, జగన్ కు వివరించగా మంచి మనసున్న జగన్ మోహన్ రెడ్డి,నేను ఉన్నానని నీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు,పది సంవత్సరాలుగా కింద ఎలాగా పలకరించాడో ఇప్పుడు కూడా అదే పలకరింపు తోని పలకరించడం , చాలా అదృష్టంగా భావిస్తూ ముందుముందు జగనన్న చేపట్టబోయే కార్యక్రమాలు తెలంగాణ నుండి నా వంతు జగనన్న అభిమానిగా మరింత రెట్టింపు ఉత్సాహంతో మరెన్నో కార్యక్రమాలు చేస్తామని అన్నారు.



# ఓయూలో పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



## టీజేయు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు

జులై 13 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూహైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మకూర్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు,విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి,వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టిజేయు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్కే అజీజ్, టీజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు మండల సహాయ కార్యదర్శి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్, టీజేయు మహిళా కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జులై 13 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శానిటేషన్ మరియు డ్రై డే సందర్భంగా పారిశ్యుద్ధం,పరిశుభ్రత మీద స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,గ్రామాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారులను నియమించి గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అని అన్నారు,గ్రామ పంచాయతీ కార్మికుల సహకారంతో ప్రతి రోజు వాడ వాడలను శుభ్రం చేస్తూ చెత్త చెదారం లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని అన్నారు,మోరీలల్లో ప్లాస్టిక్ కవర్లు వెయ్యొద్దు అని ప్రజలను కోరారు,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు అనిపించిన వెంటనే స్థానిక ఏఎన్ఎం ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు,గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు,ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కట్టెకోలా సత్తయ్య గౌడ్,పంచాయతీ కార్యదర్శి నరేందర్,కందడి అనంత రెడ్డి,జోగు దేవయ్య,ఆశా కార్యకర్తలు హేమలత, నవ్య,శశిరేఖ,అంగన్వాడి టీచర్ అక్తర్ బేగం,కిష్టయ్య, ఇస్తారి,నరేందర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని రామచంద్రపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కేశమ్మోహన్ రాజు , ఉషారాణి ఇటీవలే బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు, వారు ఆ పాఠశాలకు చేసిన సేవలకు విద్యాబోధనకు, విద్యార్థులు, తల్లిదండ్రులందరూ పాఠశాలకు చేరుకొని, పాఠశాల నుంచి వెళ్ళొద్దని కన్నీటితో వీడ్కోలు పలికారు ఈ సమావేశంలో తల్లిదండ్రులందరూ మాట్లాడుతూ మళ్ళీ ఇదే పాఠశాలలో మీరు రావాలని ఇక్కడే ఉండాలని కోరారు,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయుల శమ్మోహన్ రాజు పాఠశాలకు పదివేల రూపాయల విరాళం ఇచ్చారు, విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు ఉషా రాణి సేవలు కూడా ఎంతో విలువైన అందరూ పొగిడారు, ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కనకయ్య , పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామస్తులు మాజీ సర్పంచి మల్లారెడ్డి, ఇంద్రా రెడ్డి, వినోద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి , పైసా నాగరాజు, సైనికుడు కరుణాకర్, చంద్రమౌళి గౌడ్ సీఏ సుజాత , ఆశా వర్కర్ అనసూయ , బింగి రవి , ఏ ఏ పీసీ చైర్మన్ బింగి అరుణ , మహిళా సంఘాలు, దాతలు దానయ్యమధు బదిలీ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# జూలై 14 నా ఎన్పి ఆర్డి మహాసభలను జయప్రదం చేద్దాం.

**షాద్ నగర్ బుగ్గ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జులై 14 నా ఉదయం 10 గంటలకు చేరుకోవాలని విజ్ఞప్తి.**

**దివ్యాంగులందరూ తరలిరావాలని రంగారెడ్డి జిల్లా కమిటీ పిలుపు.**

మన సాక్షి గొంతుక /జులై 12(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

వికలాంగుల జాతీయ హక్కుల వేదిక రంగారెడ్డి జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయాలని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి ఫంక్షన్ హాలో జులై 14 న ఎన్పి ఆర్డి మహాసభలు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వికలాంగుల పలు సమస్యలు పెన్షన్ పెంపు, బ్యాక్ లాక్ పోస్టులు, దివ్యాంగుల పరికరాలు, కార్పొరేషన్ రుణాలు, గృహాలు, విద్య, ప్రమాద బీమా, వంటి వాటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు చర్చలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరూ షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మహాసభలకు 10 గంటల సకాలంలో చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కిషన్ రెడ్డి బండి సంజయ్

## రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్

రాష్ట్ర నాయకులను కలిసిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ శుక్రవారం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన మల్లిక కన్వెన్షన్, శంషాబాద్ నందు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రావడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ప్రేమ్ రాజుతోకలశ్రీనివాసెడ్డి,సిద్దు,బుక్కప్రవీణ్,వంశీ,శ్రీను,యాదవ్,నర్సింగ్,రాహుల్,సాయి ప్రదీప్,లడ్డు, మేకల ఆనంద్ ముదిరాజ్, . బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. జిల్లా ప్రధాన కార్యదర్శులు. అసెంబ్లీ కన్వీనర్లు. కార్పోరేటర్లు పాల్గొన్నారు.











## కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ ని

## మర్యాద పూర్వకంగా కలిసిన షా ద్ నగర్ సంస్కార భారతి సభ్యులు

మన సాక్షి గొంతుక /జులై 12/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

సంస్కార భారతి ,నవ కళా భారతి షా ద్ నగర్ వారు కేంద్ర సహాయ హోం మినిస్టర్ బండి సంజయ్ ని ఈ రోజు మల్లికా గార్డెన్ శంషాబాద్ నందు మర్యాద పూర్వకంగా కలిసి జూలై 20,21,వ తేదీలలో షాద్ నగర్ లో తెలంగాణ లో మొదటిసారిగా నిర్వహించే జాతీయ బాలల బహు భాషా నాటకోత్సవాలు 2024,గురించి వివరించి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్య క్రమాలను తిలకించి చిన్నారులకు ఆశీస్సు లందించి బాల కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. వారు అందుకు సానుకూలంగా స్పందించి కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బి.జే.పి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి బి.జే.పి. సభ్యులు అశోక్, సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వీ.రంగయ్య సభ్యులు సింగారం శ్రీనివాస్ హాజిపల్లి మాజీ సర్పంచ్ ,సంస్థ ప్రధాన కార్యదర్శి రవీందర్ శివ ఉపాధ్యక్షులు వడ్ల రమేష్ చారీ గారలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ గూటిలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్,ఆర్ గణేష్ గుప్తా,శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్.సుష్మా మహేందర్ రెడ్డి,

మన సాక్షి గొంతుక /జులై 12/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



హైదరాబాద్ బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. తాజాగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో హస్తం పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు, ఆర్ గణేష్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. తాజా చేరికతో మొత్తం 8 మంది కాంగ్రెస్‌లో చేరినట్టయింది. కాగా మరో ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.

త్వరలో బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్ పార్టీలో విలీనం కాబోతోందని అనడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. సిటీలోని ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.





## పెండింగ్ ఫీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి.

ఏబీవిపి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి

మనసాక్షిగొంతుక ప్రతినిధి/జనగామ:




అఖిల భారత విద్యార్థి పరిషత్ జనగామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులపై,విద్యపై కనీసం ధ్యాస లేదని అన్నారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కనీసం ఒక్కసారి కూడా విద్య పట్ల మాట్లాడిన రోజు లేదన్నారు.పేద విద్యార్థులు స్కాలర్షిప్స్ పై ఆధారపడి చదువుతుంటే గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్స్ తీసుకోలేక పై చదువులకు వెళ్లలేక మధ్యలో విద్య ఆపేయాల్సిన పరిస్థితి చూస్తున్నామని అన్నారు.ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం పైన ఉన్న సోయి విద్యపై లేదన్నారు.ఇప్పటికే దాదాపు 7వేల కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని అన్నారు.పెండింగ్ లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని,లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తీక్,దేవులపల్లి నితీష్,గణేష్,సాయిరోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బేజాడి బీరప్ప





మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ/హైదరాబాద్:

హైదరాబాదు లోని మల్లికా కన్వెన్షన్ లో కేంద్ర మంత్రివర్యులు,బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన,కేంద్ర మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డోర్నకల్ అసెంబ్లీ ప్రభారి బేజాడి బీరప్ప పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్,పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డికె.అరుణ,ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పటేల్,సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారీ,జాతీయ కార్యవర్గ సభ్యులు,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మరియు తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ పార్లమెంట్ సభ్యులు మరియు శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ప్రజాప్రతినిధులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.

## జనగామ జిల్లాలో విషాదం

### విద్యుదాఘాతంతో తాత్కాలిక కార్మికుడు మృతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింగాలఘణపురం:



జనగామ జిల్లా లింగాల ఘణపురంమండలం వనపర్తి గ్రామంలో శుక్రవారం విషాదం చోటు చేసుకుంది.విద్యుత్ సరఫరాలోలోపాన్ని సరి చేసేందుకు స్తంభంఎక్కిన తాత్కాలిక కార్మికుడు కుక్కలమల్లేష్ విద్యుత్ ఘాతానికి గురైస్తంభంపైనే మృతి చెందాడు.లింగాలఘణపురం పోలీసులు ఘటనా స్థలానికిచేరుకుని మల్లేష్ మృతదేహాన్ని విద్యుత్ స్తంభంపై నుంచి కిందకుదింపి పోస్ట్ మార్టం కోసం జనగామ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.ఈ ఘటనపై పోలీసులువిచారణ జరుపుతున్నారు.ఎల్సీ తీసుకోవడం,ఇవ్వడంతో జరిగిన నిర్లక్ష్యం కు ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.కాగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ఘోరం జరిగిపోయిందని,మూడు నెలల వ్యవధిలోనే ఇది రెండవ సంఘటన కావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగి విద్యుత్ సిబ్బందిపై దాడికి దిగగా పోలీసులు అడ్డుకున్నారు.

## ఎయిర్ ఫోర్సు ఉద్యోగాలకు అవివాహితుల నుండి దరఖాస్తుల ఆహ్వానం



మనసాక్షిగొంతుకప్రతినిధి/జనగామ( జూలై,12):

ఇంటర్మీడియట్ చదివిన అవివాహిత యువతీ యువకులు ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆధ్వర్యంలో జారీ చేసిన భారతీయ వాయుసేన అగ్నిపత్ స్కీం క్రింద ఉద్యోగాలకు ఇంటర్ లేదా సమాన స్థాయి విద్యార్హతలు ఉండి 50 శాతం మార్కులతో 3-7-2004 నుండి 3-01-2008 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులని తెలియజేశారు.అవివాహితులై ఉన్నవారు మాత్రమే క్లరికల్, టెక్నికల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలని ఆన్లైన్ పోర్టల్ అగ్నిపత్.సిడిఏసి.ఇన్ లో లాగిన్ అయ్యి ఈనెల 8వ తేదీ నుండి 27 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వాలు మారినా ఉపకార వేత(నా)లు తీరావా....?

**రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి**

**తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి**

**ఫీజులు విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతంగా చేస్తాం**

**ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం**






మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు,ఫీ రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మభిక్షం మాట్లడుతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు.తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి.2019- 2020 - 800 కోట్లు,2020-2021 -2356 కోట్లు,2021-2022 - 2100.43 కోట్లు, 2022-2023 - 2958.14 కోట్లు మొత్తం 8214.57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు.ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు.ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టీఫికేట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది.కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూసివేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు.తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు..స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు,వాటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది.కానీ ఆయా మార్గదర్శకాలు ప్రభుత్వమే అమలు చేయడం లేదు.అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థుల నుండి దరఖాస్తులు తీసుకోని ప్రభుత్వం పరిశీలన చేయాలి. పరిశీలనలో అర్హులు అని తెలితే ముందే 25శాతం చెల్లించాలి,అకడమిక్ ఇయర్ మధ్యలో 50శాతం,మిగిలిన ఫీజులు సంవత్సరం చివర్లో చెల్లించాలి.కానీ ఈ నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వాలు పాటించడం లేదు.విద్యార్థి దరఖాస్తు చేసుకోని తన కోర్సు ముగిసే వరకు కూడా ఫీజులు విడుదల చేయడం లేదు,ఫలితంగా విద్యార్థులు ఉన్నత చదువులు చదివే పరిస్థితి లేకుండా పోతుంది.రాష్ట్రంలో అత్యధికంగా బి.సి.విద్యార్థులకు ఎక్కువ ఫీజులు బకాయిలు ఉన్న పరిస్థితి ఉంది.డబ్బులు చెల్లించలేని విద్యార్థులు సర్టిఫికేట్స్ కళశాలలో వదిలేసి చదువులకు స్వస్తి చెప్పి ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తున్నారు.అందుకే తక్షణమే ముఖ్యమంత్రి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ హై స్కూల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని అన్నారు.తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు చదువుకోవడానికి అన్ని రకాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు అందరితో కలిసి ఉద్యమాలు నిర్వహిస్తామని వారికి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా నాయకులు యాకాన్న రాథోడ్, దాసగాని సుమ,పొదల లవకుమర్ ఆర్యా,శ్రీనాథ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడుల నుండి ప్రజలను కాపాడాలి



విహెచ్ఆర్ ఫౌండేషన్ రామగుండం ఇంచార్జ్ సిగిరి రాము

మనసాక్షిగొంతుక ప్రతినిధి/రామగుండం:వీధి కుక్కల దాడుల నుండిప్రజలనుకాపాడాలనివిహెచ్ఆర్ఫౌండేషన్రామగుండంఇంచార్జ్సిగిరాముఅన్నారు.రామగుండం నియోజకవర్గం పరిధిలో వీధి కుక్కల దాడులు ఎక్కువ కావడంతో ఇటీవల కాలంలో కుక్కల దాడి వల్ల ఒక వ్యక్తిమరణించారు.అదేవిధంగాఎంతోమందిచిన్నారులుఈకుక్కలదాడిలోతీవ్రగాయాలయ్యారు.స్థానికగోదావరిఖనిప్రభుత్వాసుపత్రిలో రోజుకు పదుల సంఖ్యలో వీధి కుక్కలదాడిలోగాయపడినవారుచికిత్సకోసంవస్తున్నారని,రామగుండంమండలపరిధిలో కుక్కల దాడుల నుండి ప్రజలను కాపాడాల్సినబాధ్యతనువెంటనేనిర్వర్తించితగినచర్యలు తీసుకోవాల్సిందిగా సిగిరి రాముఆధ్వర్యంలోవివిధడివిజన్లఫౌండేషన్కోఆర్డినేటర్లుకాసర్లరవీంద్రచారి,బోడిగాశ్రీనివాస్గౌడ్,బొడ్డుపెల్లిరమేష్,సిగిరీ తిరుపతి,బొల్లంమధు,దాడితిరుమల్ కార్పోరేషన్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.